# స్లేట్ హైస్కూల్లో ముందస్తుగా ఘనంగా బతుకమ్మ వేడుకలు



**నేటి సాక్షి జగిత్యాల టౌన్ ( పూరెళ్ల బాపు ) :** జగిత్యాల పట్టణంలోని మిషన్ కాంపౌండ్ లో ని “స్లేట్ హైస్కూల్లో” శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పెద్దల అమావాస్యతో ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు మహిళలు, చిన్న పిల్లలు ఒక చోట బతుకమ్మలు పెట్టి వాటి చుట్టు వాలయాకరంగా పాటలు పాడుకుంటూ తిరిగి నిమజ్జనం చేస్తారు. చివరి రోజు సద్దుల బతుకమ్మగా ఆడుతారు. అయితే ఆదివారం నుండి స్కూల్లకు పండుగ సెలవులు ఉండడంతో శనివారం స్లేట్ హైస్కూల్లో యాజమాన్యం, ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు కలిసి పెద్దగా తయారు చేసిన బతుకమ్మను పేర్చి ముందస్తు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో విద్యార్థినిలు, మహిళా ఉపాధ్యాయురాళ్లు వివిధ రకాల పూలతో బతుకమ్మను అందంగా పేర్చి పాటలు పాడుతూ వేడుక జరుపుకున్నారు. డీజే పాటల నడుమ కోలాటలు ఆడుతూ సంబరంగా జరుపుకున్నారు. తదనంతరం బతుకమ్మను తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న, డైరెక్టర్లు తిరుపతిరెడ్డి, రాజ్యలక్ష్మి, ఇన్చార్జి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రశ్నించిన బీజేపి కార్యకర్తలే టార్గెట్

- **కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకుతున్న బీజేపీ మండలధ్యక్షుడు పై చర్యలు తీసుకోవాలి**
- **మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు గోమాసు సావిత్రి**



**నేటిసాక్షి/మంగపేట :** మండలంలో అధికార పార్టీ నాయకులను బీజేపీ నాయకులు విమర్శిస్తే బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు రావుల జానకి రావు కు ఎందుకు అంతా ఉలుకు మండల బీజేపి అధ్యక్షుడు వైఖరి ఏంటో అర్థం కావట్లేదని మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు గోమాసు సావిత్రి అన్నారు మీడియా సమావేశంలో గోమాసు సావిత్రి మాట్లాడుతూ ప్రతి పక్షంలో ఉండి ప్రజా సమస్యల గురించి ప్రభుత్వం పై పోరాటం చేయటం మరచి సొంత పార్టీలో ప్రజా సమస్యల గురించి పోరాటం చేసే నాయకులపై బీజేపీ పార్టీ కార్యకర్తలపై ఎందుకు అంతా కాక్కసు అర్థం కావటం లేదని ఆమె అన్నారు ఆయన బీజేపి పార్టీ కోసం పని చేస్తున్నారా లేక కాంగ్రెస్ పార్టీ వేరే ఇంకేదైనా పార్టీ కోసం పని చేస్తున్నారో అర్థం కావటం లేదని ఆవేదన వెళ్ళబుచ్చారు అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అక్రమాలు అన్యాలపై ఏనాడూ బీజేపీ మండలధ్యక్షులు రావుల జానకిరావు ధర్నాలు రాస్తారోకోలు మీడియా సమావేశాలు మండలం లో 25 గ్రామ పంచాయతి లలో ఉన్నా బీజేపీ కార్యకర్తలను సీనియర్ నాయకులను పిలచి సభలు సమావేశాలు ఏనాడూ అయిన నిర్వహించలేదు ఏనాడూ కాంగ్రెస్ పార్టీ మీద మాట్లాడక పోవటం దేనికి సంకేతం కాంగ్రెస్ పార్టీ ని ప్రశ్నించి పోరాటం చేస్తున్నా బీజేపీ కార్యకర్తలే ఆయనకు టార్గెట్ బీజేపీ పార్టీ కార్యకర్తలంటే ఎందుకు నచ్చుడం లేదో అర్థం కావడం లేదని ఆమె ఆగ్రహం వెళ్ళబుచ్చారు కాంగ్రెస్ నాయకుల అండదండలతో పనిచేయాలనుకుంటే ఆయన నిర్మొహమాటంగా వాళ్ళతో కలసి పని చేసుకోవచ్చు మాకు ఎలాంటి అభ్యంతరం లేదని కాంగ్రెస్ చేసే విధానాలను ప్రశ్నించిన ప్రతి కార్యకర్తతో మాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన చెప్పటం దేనికి సంకేతమో చెప్పాలని ఆమె అన్నారు కాంగ్రెస్ తో పోరాడే బీజేపీ కార్యకర్తల మనోధైర్యాన్ని పోగొట్టే విధంగా ఆయన మాట్లాడకుండా పార్టీకి ఎలాంటి నష్టం జరగకుండా కార్యకర్తలు పార్టీ నుండి దూరం కాకుండా జిల్లా బీజేపీ అధిష్టానం రావుల జానకిరావు పై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోని మండలంలో బీజేపీ పార్టీ ని కార్యకర్తలను కాపాడలని బీజేపీ జిల్లా పార్టీ అధిష్టానం ను ఆమె కోరారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- **నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పూర్తి చేసి బిల్లులు పొందాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం జగిత్యాల పట్టణంలోని 5వ వార్డు, 11వ వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొదటి విడతలో మంజూరైన ఇండ్ల పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మంజూరైన ఇళ్లకు వెంటనే గ్రౌండింగ్ చేసి, పనులు వేగవంతంగా ప్రారంభించాలన్నారు.

### లబ్ధిదారులకు రుణ సాయం

నిరుపేద లబ్ధిదారులకు అవసరమైతే మహిళా సంఘాల మెప్మా ద్వారా రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ క్రమంలో ఇండ్ల నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలపై లబ్ధిదారులను నేరుగా అడిగి తెలుసుకున్నారు.

### ప్రభుత్వ నిబంధనలు పాటించాలి

ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం 400 చదరపు అడుగులకు తగ్గకుండా, 600 చదరపు అడుగులకు మించకుండా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని తెలిపారు. పనులు సకాలంలో పూర్తిచేసి, వెంటనే బిల్లులు పొందాలని లబ్ధిదారులకు సూచించారు.



### ఇసుక ఉచితం - రవాణా ఖర్చులు లబ్ధిదారులవే

ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందిస్తుందని, అయితే రవాణా ఖర్చులు, కూలీల ఖర్చులు లబ్ధిదారులే భరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇందుకోసం జగిత్యాల పట్టణంలో ఇసుక బజార్ ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. లబ్ధిదారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

### నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

ఇళ్ల నిర్మాణంలో నాణ్యత లోపించకుండా పనులు జరగాలని, ప్రతి ఇంటి బేస్మెంట్ లెవెల్ పూర్తి అయిన దశ నుంచి ఇండ్ల ప్రగతిని ఎప్పటికప్పుడు రిపోర్టుల రూపంలో పంపాలని అధికారులను ఆదేశించారు. అలాగే, పూర్తయిన ఇండ్ల ఫినిషింగ్ పై వారానికోసారి రిపోర్టు సమర్పించాలని సూచించారు. లక్ష్యాల ప్రకారం అన్ని యూనిట్లు ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మున్సిపల్ కమిషనర్ స్పందన, వార్డు ఆఫీసర్, క్లస్టర్ ఆఫీసర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- **క్రీడలతోనే శరీరక దృఢత్వం - జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**
- **జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా క్రీడోత్సవాలు ప్రారంభం**

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని వివేకానంద మినీ స్టేడియంలో శనివారం జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడ దినోత్సవం భాగంగా క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై క్రీడోత్సవాలను ప్రారంభించారు.

### ఆరోగ్యానికి క్రీడలు అవసరం

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉరుకుల పరుగుల జీవన విధానంలో ప్రతి ఒక్కరూ క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్రీడల ద్వారా శరీర దృఢత్వం, మానసిక దృఢత్వం లభిస్తాయని తెలిపారు. పని ఒత్తిడిని తగ్గించుకోవడానికి క్రీడలే ఉత్తమ మార్గమని పేర్కొన్నారు.

### గెలుపోటములు సహజం

ఆటల్లో గెలుపోటములు సహజమని కలెక్టర్ అన్నారు. ఓడినవారు నిరుత్సాహపడకుండా, దానిని అనుభవంగా మలుచుకొని విజయం సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ పాల్గొనాలని సూచించారు.



### పోటీలలో విద్యార్థుల సందడి

ఈరోజు నిర్వహించిన క్రీడల పోటీలలో క్రికెట్ విభాగంలో 8 జట్లు, వాలీబాల్ విభాగంలో బాలురు 9 జట్లు, బాలికలు 3 జట్లు పాల్గొన్నాయి. బ్యాడ్మింటన్ విభాగంలో 32 మంది పోటీపడ్డారు.

### మహిళా ఉద్యోగుల కోసం ప్రత్యేక క్రీడలు

దీంతోపాటు మహిళా ఉద్యోగుల కోసం లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ వంటి వినోదాత్మక క్రీడలు కూడా నిర్వహించామని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డాక్టర్ కోరుకంటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, డిఆర్డిఓ రఘువరన్, జిల్లా అధ్యక్షులు పడాల విశ్వాసాద్‌తో పాటు అనేకమంది అధికారులు పాల్గొన్నారు.

# దేవాలయానికి విరాళం



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రానికి చెందిన సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత సూర్య మోహన్ రెడ్డి గారు పెద్ద చింత గ్రామంలో పెద్ద చింతకుంట గ్రామంలో వెలిసిన శ్రీ దేవి నవరాత్రులకు రూ,20000 రూపాయలు చందగాను , బతుకమ్మ పోటీలలో పాల్గొని బతుకమ్మలకు ఫౌండేషన్ తరపున బహుమతుల ప్రధానోత్సవము చేయడానికి ఒప్పుకున్నందుకు కమిటీ తరపున ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు చదువుల్లో రాణించాలి

### ధన్వాడ ఎస్సై రాజశేఖర్....



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 20 :** విద్యార్థులు చదువులో తన ప్రతిభను మెరుగుపరచాలని జిల్లా స్థాయిలో రాణించాలని ధన్వాడ ఎస్సై రాజశేఖర్ కోరారు. నారాయణపేట జిల్లాలోని ధన్వాడ గవర్నమెంట్ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగత కార్యక్రమం నిర్వహించారు. ఎంతో సంబరంగా నిర్వహించబడిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్ ,ధన్వాడ మండల ఎం ఈవో గాయత్రి మేడం గారు,ధన్వాడ మండల ప్రభుత్వ బాలుర పాఠశాలగౌరవ ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్ సార్ ధన్వాడ మండల గౌరవ సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కు శాలువలతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధన ,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల పరిధిలోని పెద్ద చింతకుంట గ్రామ స్టేజి సమీపంలో శుక్రవారం నాడు అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం డిక్కుని చిట్యాల గ్రామానికి చెందిన సంతోష్(32) అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందినట్లు మరకలు ఎస్సై మహేశ్వరి తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్లో శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులుబతుకమ్మ సందర్భంగా గౌరమ్మను పసుపు రంగు పూలతో పేర్చి తొమ్మిది రోజుల పాటు ఆటపాటలాడి పూలను నీటిలో వదులుతారు. శివుడు లేని పార్వతి గురించి పాటలగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటున్నారు. తెలంగాణ వాసులు. బతుకమ్మ పండుగ ప్రకృతిని అరాధించే పెద్దపండుగ. పూలు బాగా వికసించే కాలంలో, పూలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో బతుకమ్మ పండుగ వచ్చి, భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని సంబరంగా జరుపుకోబడుతుంది. ఈ సంబరాలు జరుపుకునే వారం అంతటా స్త్రీలు “బొడ్డెమ్మ” (మట్టితో చేసే దుర్గాదేవి బొమ్మ) ను బతుకమ్మతో పాటూ చేసి నిమజ్జనం చేస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రధానోపాధ్యాయులు భారతి విజయ మంగళ నిర్మల శశిరేఖ శ్రీదేవి శిరీష భాను ప్రకాష్ నర్సింలు నరసింహ ప్రతాప్ మధుసూదన్ రావు రఘురాం రెడ్డి లక్ష్మణ్ వెంకటేష్ మరియు విద్యార్థులు బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..


# జిల్లా స్థాయి చెస్ పోటీలకు ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థి ఎంపిక



**నేటి సాక్షి (పూరేళ్ళ బాపు ) జగిత్యాల టౌన్ :** జగిత్యాల పట్టణంలోని అరవింద్ నగర్ లో గల ఆక్స్ఫర్డ్ స్కూల్ కు చెందిన లవిత్ అనే విద్యార్థి SGF అండర్ – 14 చెస్ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరచి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయికి ఎంపిక కావడం జరిగింది ఈయన ఎంపిక పట్ల పాఠశాల కరస్పాండెంట్ రవి ప్రసాద్– శ్రీదేవి గార్లు మరియు అధ్యాపక బృందం లవిత్ ను అభినందించారు.

# మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

## విద్యార్థులు, అధ్యాపకుల సందడి మధ్య ఘనంగా



**నేటి సాక్షి - మెట్‌పల్లి ( రాధారపు నర్సయ్య ) :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో పూలతో అలంకరించిన బతుకమ్మను విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఎంతో ఉత్సాహంగా ఆడిపాడుతూ జరుపుకున్నారు.

**పాటలతో సందడి - బతుకమ్మ నిమజ్జనం :** ఈ సందర్భంగా విద్యార్థినులు సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, వలయాకారంలో ఆడుతూ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. అనంతరం బతుకమ్మను ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య, వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్నతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ – విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం




**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) వెదురు కుప్పం:** డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెదురుకుప్పంలో మూడో శనివారంలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర నిర్వహిం చడమైనది. ఈనెల“సాసా” కార్యక్రమం గ్రీన్ ఆంధ్రప్రదేశ్ గా నిర్వహిం చడమైనది. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు , కార్యాలయ సిబ్బంది పరిశుభ్రత పచ్చదనం చేపట్టారు. మొక్కలకు పాదులు తీయడం, క్రొత్త మొక్కలు నాటడం చేయడమైనది. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద పచ్చదనం పెంపొందించే విధానాలను, పరిసరాలు పరిశుభ్రత గురించి విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ఎన్ఎస్ఎస్ విభాగా ఆఫీసర్ డాక్టర్ డాక్టర్ సి. మంగళ గౌరీ మరియు ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి వెంకటేష్ స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర దిశగా విద్యార్థులు వారి వారి గ్రామాల వృద్ధిలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థుల స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేసారు

# బతుకమ్మ తెలంగాణ జనజీవన శైలికి ప్రతీక




- అదనపు కలెక్టర్ బి.ఎస్. లత
- జగిత్యాల కళాశాలలో విద్యార్థినుల ఉత్సాహంగా బతుకమ్మ వేడుకలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల ఎస్.కె.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో శనివారం బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రత్యేకతను ప్రతిబింబించే ఈ పూల పండుగలో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కళాశాల ఆవరణ పూల రంగులతో కళకళలాడింది.

## స్త్రీల ఆరాధన పండుగ -బిఎస్ లత

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జగిత్యాల అదనపు కలెక్టర్ బి.ఎస్.లత మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ స్త్రీల ఆరాధన పండుగగా, ప్రకృతి సంపదను కాపాడే పండుగగా, తెలంగాణ సాంస్కృతిక చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. గౌరమ్మ పూజ ద్వారా మహిళల ఆధ్యాత్మిక శక్తి, కుటుంబ బంధాలు మరింత బలపడతాయని వివరించారు. పూలతో బతుకమ్మను అలంకరించడం ప్రకృతి పట్ల గల గౌరవానికి ప్రతీక అని ఆమె పేర్కొన్నారు.

## సమాజాన్ని కలుపుకునే పండుగ - ప్రిన్సిపాల్

కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ ప్రతి మహిళకు సంబంధించిన పండుగ మాత్రమే కాకుండా, సమాజాన్ని కలుపుకునే వేదిక అని అన్నారు. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలో బతుకమ్మ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

## పాటలతో ఊరట- నృత్యాలతో సందడి

విద్యార్థినులు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు. పూలతో అలంకరించిన బతుకమ్మలను వలయాకారంలో చుట్టూ ఆడుతూ సాంప్రదాయాన్ని ప్రతిబింబించారు. కళాశాల ఆవరణలో బతుకమ్మ గానం, సాంప్రదాయ ఆటలు సందడి చేసాయి.

## ఘనంగా బతుకమ్మ నిమజ్జనం

ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శ్రీనివాస్, లెఫ్టినెంట్ పి.రాజు, గోవర్ధన్ సాయి మధుకర్, కే.శ్రీనివాస్, లైబ్రేరియన్ కే.సురేందర్, దివ్యరాణి, డాక్టర్ మహేష్, స్వరూప, సుప్రియ, కవిత, రజిత, వేణు, గట్టయ్య, పవన్ కళ్యాణ్, ప్రమోద్, ఏవో అరవింద్, నీరజ, గణేష్, ప్రభు తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. చివరగా బతుకమ్మను ఘనంగా నిమజ్జనం చేశారు.

# పారిశుధ్యం పై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలి

- పచ్చదనం - పరిశుభ్రత అందరి బాధ్యత.
- కమీషనర్ ఎన్ మౌర్య



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** పారిశుధ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండి, పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ప్రజలకు పిలుపునిచ్చారు. స్వచ్ఛత హి సేవ, స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర లో భాగంగా మూడవ శనివారం హోమ్ కంపోస్టింగ్ పై మెప్మా కార్యాలయంలో ఆర్.పి.లకు అవగాహన కల్పించి ఎరువులు, మొక్కలను కమిషనర్ ఎన్.మౌర్య పంపిణీ చేశారు. గొల్లవానిగుంట వద్దనున్న తొండమాన్ చక్రవర్తి మార్గంలో శాప్ చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబర్ భాను ప్రకాశ్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ, రాష్ట్ర అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వూకా విజయ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ మెంబర్ కుమారమ్మ, రజక సంఘం డైరెక్టర్ కరాటే చంద్ర తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛత హి సేవ కార్యక్రమాల్లో భాగంగా రెండు వారాల పాటు పారిశుధ్యంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. 5వేల మొక్కలు పంపిణీ చేస్తున్నామని, వాటినిన్నటడమే కాదు వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మీదేనని తెలిపారు. అన్ని మొక్కలకు జియో టాగింగ్ చేస్తామని అన్నారు. తడి, పొడి చెత్త వేరు చేసి ఇచ్చే విధానం, హోమ్ కంపోస్టింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ప్రాణాలకు ముప్పుగా మారుతున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ నియంత్రించి తిరుపతిని ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. డిగ్రెడబుల్ కవర్లలోనే మీకు సేంద్రీయ ఎరువులు అందజేస్తున్నామని తెలిపారు. శాప్ చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, టిటిడి బోర్డు మెంబర్ భానుప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో పచ్చదనం – పరిశుభ్రతపై చేస్తున్న ప్రచారం గొప్పగా ఉందన్నారు. ఆధునిక కాలంలో అన్ని కాలుష్యం అయ్యి, అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. పచ్చదనం పెంచేందుకు రాష్ట్ర , కేంద్ర ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. ప్రజల ప్రాణాలకు పెనుముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ నియంత్రణకు అందరూ నడుబిగించి ముందుకు సాగాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పెరటి మొక్కలు అయిన వంకాయ, మిరప, టమోటో వంటి మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, ఏసిపిలు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోండి

- వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి...
- ప్రజలు అప్రమత్తంగా ఉండండి..
- చిన్నపిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకండి..
- వానల నేపథ్యంలో అధికారులు తీసుకుంటున్న చర్యలు భేష్...
- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) చిత్తూరు :** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయనీ.. చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,..చిన్న పిల్లలను వంకలు, వాగుల వద్దకు వెళ్ళనివ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వానల తీవ్రతను ముందుగానే పసిగట్టిన అధికారులు.., అందుకు అనుగుణంగా తీసుకున్న చర్యలు భేషుగ్గా ఉన్నాయన్నారు. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో.. శనివారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వర్షాలు విస్తారంగా కురవడం శుభపరిణామమన్నారు. మరీ ముఖ్యంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలో కురుస్తున్న వర్షాలతో వాగులు వంకలు, నదులు పొంగి ప్రవహిస్తున్నాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో.., పరిస్థితిని ముందు చూపుతో గుర్తించిన అధికారులు, అప్రమత్తతో వ్యవహరించి తీసుకున్న చర్యలు సత్ఫలితాలనిచ్చాయన్నారు. ఇకపోతే.. వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అధికారులకు సూచించారు పారిశుద్ధ్యానికి పెద్దపెట్టవేసి, గ్రామీణ ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు.



# హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్





- హైకోర్టు న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ జగిత్యాల కు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రేణుక యారను ఆర్ అండ్ బి విశ్రాంత గృహములో మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందించారు. సీనియర్ సివిల్ జడ్జి న్యాయస్థానంలో జిల్లా న్యాయమూర్తులు, అధికారులతో సమావేశం నిర్వహించుటకు జిల్లాకు హైకోర్టు న్యాయమూర్తి వచ్చారు. వీరితో పాటు జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి, జిల్లా ఎస్పి అశోక్ కుమార్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘుచందర్ తదితరులు ఉన్నారు.

# కోరుట్ల మున్సిపల్‌ను ముట్టడించిన దివ్యాంగులు

- **ఆసరా - చేయూత పెన్షన్లు వెంటనే పెంచాలని వినతి**



**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కోరుట్ల మున్సిపల్ వద్ద దివ్యాంగులు, ఆసరా – చేయూత పెన్షనుదారులు ఆందోళన చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించారు.

### ప్రభుత్వ హామీలు అమలు కాలేదు

ఈ సందర్భంగా దివ్యాంగ నాయకుడు చెట్టిపెల్లి ఓం ప్రకాష్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు గడిచినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు మేనిఫెస్టోలో ఇచ్చిన పెన్షన్ హామీలను ఇప్పటివరకు అమలు చేయలేదని విమర్శించారు. వికలాంగులకు ఉచిత బస్సు ప్రయాణం, నెలకు ₹6,000 పెన్షన్, కండరాల క్షీణత ఉన్న వారికి ₹15,000, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీతా కార్మికులకు ₹4,000 పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని గుర్తుచేశారు.

### ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలి

హామీల అమలులో జాప్యం వల్ల నిరుపేదలు, వికలాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ నాయకులు వోడ్నాల శ్రీనివాస్ రావు, సదుల మనోజ్, గట్ల సాయి ప్రసాద్, ఎం.డి.పి.రోజు, బాబా ఫరూక్, నసీం భాయ్, ఇంతియాజ్, సాయిలు, నిఖిల్ ప్రసాద్, బండి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ అవసరాలకు అనుగుణంగా సూక్ష్మ అర్థశాస్త్రంలో మార్పులు



- **మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకయ్య**
- **పునరుద్ధరించబడిన తెలుగు మీడియం పుస్తకావిష్కరణ**

**నేటి సాక్షి - మెట్ పల్లి ( రాధారపు నర్సయ్య ) :** మార్కెట్లో చోటుచేసుకుంటున్న ఆధునిక మార్పులకు అనుగుణంగా సూక్ష్మ అర్థశాస్త్రంలో ప్రభుత్వం మార్పులను తీసుకువస్తోందని మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య తెలిపారు. శనివారం జగిత్యాల జిల్లా మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవం–ణలో కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో పునరుద్ధరించబడిన 'సూక్ష్మ అర్థశాస్త్రం' అనే తెలుగు మీడియం పుస్తకాన్ని ఆవిష్కరించారు.

### ఆధునిక అంశాలకు ప్రాధాన్యం

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, మార్కెట్లో కృత్రిమ మేధస్సు Artificial Intelligence, డిజిటల్ మార్కెటింగ్ తదితర ఆధునిక అంశాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, సూక్ష్మ అర్థశాస్త్రంలో కూడా వాటికి సంబంధించిన కొత్త అంశాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని నల్గొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య ఆధ్వర్యంలో తీర్చి దిద్దారని గుర్తు చేశారు.

### ఉన్నత విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం

తెలంగాణ ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు, అలాగే ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఈ మార్పులు అమలులోకి వచ్చినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వేంకయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, అకాడమిక్ కోఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్‌ఓడీ మనోజ్ కుమార్, ఉపన్యాసకులు శ్రీకాంత్, అంజయ్య, దశరథం, సత్యశోధనతో పాటు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అపోలో యూనివర్శిటీలో అరుదైన స్టాంపుల ఎగ్జిబిషన్

- **ఘనంగా అపోలోపెక్స్-2025 ప్రారంభం**

తరలివచ్చిన వేలాది మంది విద్యార్థులు, సందర్శకులు



**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** చిత్తూరు, సెప్టెంబర్ 20: ది అపోలో యూనివర్శిటీ చరిత్రలో ఒక మధుర ఘట్టంగా నిలిచిపోయే అరుదైన తపాలా ప్రదర్శన "అపోలోపెక్స్ – 2025" శనివారం ఘనంగా ప్రారంభమైంది. యూనివర్శిటీ ఫిలాటెలీ క్లబ్ ఆధ్వర్యంలో, మణిపాల్ ఫిలాటెలిక్, న్యూమిస్మాటిక్ క్లబ్, ఇండియన్ పోస్టల్ శాఖల భాగస్వామ్యంతో యూనివర్శిటీ క్యాంపస్లోని డా. ప్రతాప్ సి. రెడ్డి నాలెడ్జ్ సెంటర్ ఆడిటోరియంలో ఈ స్టాంప్ ఎక్స్పో ప్రారంభమైంది ఈ కార్యక్రమానికి వైస్ చాన్సర్ డా. హెచ్. వినోద్ భట్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, చిత్తూరు పోస్టల్ సూపరింటెండెంట్ భనవంత్ లక్ష్మణ్ నాయక్, మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్–మహికి చెందిన ప్రొఫెసర్లు డా. కిరణ్ ఆచార్య, డా. నిశాంత్ భట్, డా. వి. పి. రాంప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. చిత్తూరు జిల్లా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడాల్ స్టాంప్ ఎక్స్పోను సందర్శించి, నిర్వాహకులకు అభినందించారు. వైస్ చాన్సలర్ డా. వినోద్ భట్ మాట్లాడుతూ – "స్టాంపులు ఒక దేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వం, సాంకేతిక అభివృద్ధిని ప్రతిబింబించే మౌన సాక్ష్యాలు. విద్యార్థులు ఇలాంటి ప్రదర్శనల ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవాలి" అని అన్నారు. భనవత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ.. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించిన అపోలో యూనిర్శిటీని అభినందించారు.

### అరుదైన స్టాంపుల వెనుక మౌనచరిత్రలు

ఈ ప్రదర్శనలో మొత్తం 60 ఫ్రేముల అరుదైన స్టాంపులు, చారిత్రక లేఖల కవర్లు, పోస్టల్ ఎన్వెలప్స్ ప్రదర్శనకు ఉంచారు. ప్రత్యేకంగా మహి – మణిపాల్ ఫిలాటెలిక్ అండ్ న్యూమిస్మాటిక్ క్లబ్ అందించిన 40 ఫ్రేముల కలెక్షన్లు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కలెక్షన్లలో పులి – అడవుల అధిపతి, నీటి పక్షులు, వాతావరణ మార్పులు, ఫిలాటెలీ అక్షరమాల, బ్రిటిష్ రాజ్, జాతీయ–అంతర్జాతీయ దినోత్సవాలు, హిందూ దేవాలయాలు, రోటరీ ఇంటర్నేషనల్, రాశిచక్ర చిహ్నాలు, సబ్మరైన్లు – జలయానాలు, స్టాంపులలో వైద్యం, స్టాంపులలో అంతరిక్షం వంటి విభిన్న అంశాలపై ప్రదర్శించిన స్టాంపులు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పటికే కర్ణాపెక్స్, సిపా, కృష్ణాపెక్స్ వంటి జాతీయ స్థాయి తపాలా ప్రదర్శనల్లో రజత, స్వర్ణ పతకాలు, "ఉత్తమ ప్రదర్శన" అవార్డులు గెలుచుకున్న కలెక్షన్లు కావడం ఈ ప్రదర్శన ప్రతిష్ఠను మరింత ఇనుమడింపచేశాయి.

### విద్యార్థుల ఉత్సాహం, సందర్శకుల స్పందన

ఈ ఎక్స్పోను వీక్షించడానికి చిత్తూరులోని 15 పైగా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తపాలా అభిమానులు, పరిశోధకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేలాది మంది సందర్శకులు ఒకే రోజు ప్రదర్శనను వీక్షించేలా నిర్వాహకులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. విద్యార్థులు తమ అనుభూతులు పంచుకుంటూ – ప్రతి స్టాంపు వెనుక ఒక చరిత్ర దాగి ఉందని తెలుసుకున్నాం. ఇది మాకు స్ఫూర్తిదాయకంగా అనిపించింది" అన్నారు. అపోలోపెక్స్ – 2025 కేవలం ఒక ప్రదర్శన మాత్రమే కాకుండా, చిత్తూరు జిల్లాలో తపాలా చరిత్రను పరిచయం చేసిన సాంస్కృతిక మైలురాయిగా నిలిచిపోనుందని ఉపాధ్యాయులు కొనియాడారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి స్కూల్ విద్యార్థులను పంపడానికి సహకరించిన కలెక్టర్, డిఈవోలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిలాటెలీ క్లబ్ కో–ఆర్డినేటర్ డాక్టర్ కీర్తన, డీన్‌లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# తెలుగు భాష పై ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి సెప్టెంబర్ 20** :కాగజ్ నగర్ పట్టణ కృష్ణవేణి ప్రైవేట్ పాఠశాల లో తెలుగుభాషపై పిల్లలకు భయం లేకుండా, పదాల నిర్మాణం, పఠన, లేఖన నైపుణ్యాలు,మంచి వ్రాత నేర్పించడం,భవిష్యత్తులో విద్యార్థులకు తెలుగు భాష పట్ల గౌరవం పెంచడమే లక్ష్యమని డాక్టర్ సంగ రాజు భాస్కర్ రాజు అన్నారు.కాగజ్ నగర్ పట్టణంలో కృష్ణవేణి పాఠశాలలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రావు ఆదేశాల మేరకు ట్రస్మా జిల్లా అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు అనర్గళంగా చదవడం రాయడం పై ప్రముఖ చదువుల డాక్టర్ సంగ రాజు భాస్కర్ రాజు విద్యార్థులకు తెలుగు అక్షరాల పరిచయం నుండి ప్రారంభించి, పదాల నిర్మాణం, వాక్య నిర్మాణం, పఠన నైపుణ్యం, మంచి చేతి వ్రాత వంటి అంశాలపై దశలవారీగా వివరణ ఇస్తూ విద్యార్థుల చేత పలికించడం రాయించడం పై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని వారు తమ హర్షం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో ట్రస్మ సభ్యులు సుజాద్ అలీ, సుర వర్ధన్, అజారుద్దీన్, మెహరాజ్ హుస్సేన్, హసీబుల్లాక్,సోనీ తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్ర రావు ను కలిసిన బిజెపి మక్తల్ పార్టీ నాయకులు



**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 20 :** తెలంగాణ రాష్ట్ర బీజేపీ పార్టీ అధ్యక్షులు కే రామచంద్రరావు ను శనివారం హైదరాబాదులో కలిసినట్లు బిజెపి పార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు రామచంద్రరావు ను శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గం బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరైనట్లు ఆయన వివరించారు.

# పుల్లెల పవన్ కుమార్ సొల్లు అజయ్ వర్మలకు సన్మానం



**నేటి సాక్షి, గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్) :**గన్నేరువరం మండల కేంద్రంలో శనివారం మున్నూరు కాపు సంఘము అధ్యక్షుడు బొడ్డు బాలయ్య ఆధ్వర్యంలో మానేరు వాగు పై వంతెన కోసం 77,కోట్ల నిధులు మంజూరు చేయడానికి కరీంనగర్ ఎంపీ, కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు పలుమార్లు విజ్ఞప్తి చేసి చర్చలు జరిపిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పుల్లెల పవన్ కుమార్ రాష్ట్ర నాయకులు సొల్లు అజయ్ వర్మలకు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్బంగా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి బ్రిడ్జి కొరకు కృషి చేసిన కేంద్ర హెూంశాఖ సహాయం మంత్రి బండి సంజయ్ కుమార్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పుల్లెల నందయ్య గొల్లపల్లి రవి పుల్లెల మల్లయ్య కొట్టే భూమయ్య పుల్లెల మీనయ్య బోడ మాధవ రెడ్డి పుల్లెల తిరుపతి తోట శ్రీధర్ పుల్లెల రాము పుల్లెల జగన్ మోహన్ శంకర్ గ్రామ ప్రజలు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలు

### అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ శాఖ ఆధ్వర్యంలో



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మరికల్ మండల శాఖ ఆధ్వర్యంలో రాబోయే నవరాత్రులు,దసరా సందర్భంగా పాఠశాలలో శనివారం ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయ బృందం,గ్రామ యువకులు,గ్రామ పెద్దలు, ఏబీవీపీ నాయకులు సురీటి. బన్నీ,రాకేష్, రాయుడు,మహేష్,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
12
ఆదివారం
21 సెప్టెంబర్ 2025

# రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు



## న్యాయ విజ్ఞాన సదస్సులు

**నేటి సాక్షి,నారాయణపేట, సెప్టెంబర్ 20 :** నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన న్యాయమూర్తి లీగల్ సర్వీసెస్ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు శనివారం రోజు నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం లోని కనుకుర్తి , గడిముంకాంపల్లి, ఉడిమల్గిద్ద ,గ్రామాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీ. కే. లక్ష్మీపతి గౌడ్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ ఏ న్. నాగేశ్వరి గారు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందని అన్నారు. వృద్ధుల సంరక్షణ మరియు సంక్షేమానికి సంబంధించిన చట్టాలు, పథకాల గురించి అవగాహన కల్పించడం, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, గిరిజన హక్కులు , బాల్యవివాహాలు, బాలకార్మిక చట్టాలు, వయోవృద్ధుల చట్టం , పిల్లలు మరియు వారసులు తమ తల్లిదండ్రులు మరియు సీనియర్ సిటిజన్లకు ఆర్థికంగా, శారీరకంగా, మానసికంగా సహాయం అందించడం వారి చట్టబద్ధమైన బాధ్యత మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని నిత్యవసర సరుకుల చట్టం ద్వారా ప్రతి ఒక్క వ్యక్తి తమ యొక్క రసీదులను జాగ్రత్తపరచుకొని నష్టం వారిని ఎదు-ర్కోకుండా తమను తాను కాపాడుకోవాలని తెలిపారు. న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్ కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయత్ సెక్రెటరీస్ రాజేష్, అస్మా బేగం , నిరంజన్ కుమార్ , ఏఎస్ఐ బి అరుణ్ పోలీస్ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్స్, తదితరు లు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# పెద్దరాజమూర్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 20 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం పెద్దరాజ మూర్ ఎంపీ యుపిఎస్ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చాలా ఆనందంగా, ఉత్సహంగా ఆట, పాటలతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కూడా పాల్గొని విద్యార్థులకు అధిక ఉత్సహాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కవిత ఉపాధ్యాయులు కే. శంకర్, కే.వెంకటేశ్వర్లు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు దసరా, బతుకమ్మ వేడుకలు

### శ్రీ సరస్వతి శిశు మందిర్ లో



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ముందస్తు బతుకమ్మ దసరా వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు మాతాజీలు తొమ్మిది రోజుల బతుకమ్మలను అద్భుతంగా తయారు చేయడం జరిగింది . పిల్లలకు చిన్నప్పటి నుంచే చిరుతిళ్లు మరియు జంక్ ఫుడ్ వలన కలిగే నష్టాలను మరియు ఆరోగ్యపరమైన ఫలాలు తినడం వలన కలిగే ప్రయోజనాలను బతుకమ్మ రూపంలో విద్యార్థులు తయారుచేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అలాగే దసరా యొక్క గొప్పదనాన్ని పిల్లల పెయింటింగ్ ద్వారా విద్యార్థులు దసరా నవరాత్రుల అమ్మవారి వేషధారణలతో విజయదశమి యొక్క గొప్పదనాన్ని, అమ్మవారి అలంకరణలో విద్యార్థినిలు అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. అలాగే పాఠశాల ఆవరణలో బతుకమ్మ పాటలతో విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో నృత్యం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఆచార్య బృందం ప్రధానోపాధ్యాయులు గోపు వెంకటేష్ ప్రబంధకారిణి కోశాధికారి నీలి శ్రీనివాస్ గారు మరియు కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఎర్రగూడూరులో స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరం



**నేటి సాక్షి 20 :పాములపాడు :** స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎర్రగూడూరు గ్రామంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య శిబిరాన్ని స్పెషల్ ఆఫీసర్-ఎంఎన్ యు. రాజు, మండల అభివృద్ధి అధికారి-ఎన్. చంద్రశేఖర్ లు పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా స్వస్త్య నారీ స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం గురించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్య నిపుణులు మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితముగా మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్- జి.మల్లికార్జున, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్-ముర్తుజాబీ, ఆరోగ్య కార్యకర్త- బి.సునీత రాణి, పంచాయతి కార్యదర్శి-వినీల, అంగన్వాడి సూపర్వైజర్- లలిత ప్రభావతమ్మ, అంగన్వాడి వర్కర్లు- ఈశ్వరమ్మ,వెంకట లక్ష్మమ్మ, సుజాత, స్థానిక ఆశ కార్యకర్తలు మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం

- దసరా సెలవుల్లో ఊరెళ్తున్నారా.
- జరభద్రం. అప్రమత్తంగా ఉండాలంటున్న
- నారాయణపేట జిల్లా ఎస్పీ. శ్రీ యోగేష్ గౌతమ్
- కొత్తవారి కదలికలపై సమాచారం అందించాలి.
- కాలనీల్లో, ఇంటి పరిసరాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు శ్రేయస్కరం.....
- దసరా పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు, అధికారులకు ముందస్తు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్.



**నేటి సాక్షి, నారాయణపేట, సెప్టెంబర్ 20 :** నారాయణపేట: దసరా పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని లిజిల్లా ఎస్పీ. శ్రీ యోగేష్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. 'దసరా పండగ దృష్ట్యా చోరీల నియంత్రణకు ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీలు నిర్విరామంగా ఏర్పాటు చేస్తున్నాం. ముందస్తు దొంగతనాల నిర్మూలన కొరకు క్రైమ్ పోలీసుల ద్వారా నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుంది. తల్లి తండ్రులు తమ పిల్లలని గమనిస్తూ ఉండాలి అని చెరువులు, బావులు , కుంటాల దగరకు వెళ్లకుండా చూసుకోవాలి.

## దసరాకి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..

నారాయణపేట లో ప్రజలు తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలు, షాపింగ్ మాళ్లలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించాలని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవం-ణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు. బీరువా తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. ఆరుబయట వాహనాలకు హేండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి. వాచ్ మెన్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. అనుమానిత వ్యక్తుల కదలికలను గమనించి, పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా కమిటీలను నిర్వహించుకోవాలి. కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద, కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా నారాయణపేట పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712670399 కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలనీ తెలిపారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం

- టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలే ట్రాయ్ లక్ష్యం:-ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల.సంజీవరాయుడు



**నేటి సాక్షి:ఆత్మకూరు(సెప్టెంబర్-20 :** టెలికామ్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ లక్ష్యమని ట్రాయ్ కాగ్ సభ్యులు డాక్టర్ బత్తుల సంజీవరాయుడు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని, ఆదిత్య కళాశా లలో టెలికం వినియోగదారుల అవగాహన సదస్సు పిఎస్ఎస్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాయ్ కాగ్ మెంబర్-డాక్టర్ బత్తుల సంజీవరాయుడు మాట్లాడుతూ టెలికామ్ నియంత్రణ ప్రాధికార సంస్థ ట్రాయ్ ప్రధాన బాధ్యతల్లో సెల్ వినియోగదారుల ప్రయోజనాలను సంరక్షించడం ఒకటి అన్నారు. మెరుగైన టెలికామ్ సేవలు అందించడం కోసం సెల్ కంపెనీలు అయిన జియో, ఎయిర్టెల్ , బిఎస్ఎన్ఎల్, వోడాఫోన్ మొదలగు కంపెనీల సేవలపై నిబంధనలు, ఆదేశాలు, పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉత్తర్వులను జారీ చేస్తుందని పేర్కొన్నారు. టెలికామ్ రంగంలో అమలు చేసిన ఆర్థిక సంస్కరణల ద్వారా 110 కోట్ల మంది వినియోగదారులు మనదేశంలో మెరుగైన సేవలు ట్రాయ్ ద్వారా పొందుతున్నారన్నారు. వివిధ టెలికామ్ సేవలు మరియు కేబుల్ టీవీ సేవలు నాణ్యతా ప్రమాణాలను సమర్ధవంతంగా రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయటానికి కేంద్ర ప్రభుత్వం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ట్రాయ్ అనే స్వతంత్ర నియంత్రణ సంస్థను రూపకల్పన చేసి అమలులోకి తెచ్చిందని చెప్పారు. అంతేకాక ట్రాయ్ నిబంధనల ప్రకారము, టారిఫ్ సిస్టం, వ్యాపార ప్రకటనల నిశిద్ధం, సేవల నాణ్యత ప్రమాణాలు, మొబైల్ నంబర్ పోర్టబుల్టి, సౌకర్యం విలువతో కూడిన సేవలు, రక్షణ, వినియోగదారుల హక్కులు మరియు మొబైల్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే ట్రాయ్ ఆవిర్భావ ఆశయం అన్నారు. ప్రస్తుత తారీఫ్ ఇతర కంపెనీల కంటే తక్కువగా బిఎస్ఎన్ఎల్ ఉండడమే కాక బిఎస్ఎన్ఎల్ లో కూడా 4 జీ సేవలు రావడం ద్వారా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ వైపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ మహమ్మద్ గౌస్, బిఎస్ఎన్ఎల్ మల్లె పోగు భాస్కర్(జెటిఓ), దేరంగుల రామాంజనేయులు(టిటి), నంద్యాల జిల్లా వినియో గదారుల సంఘం అధ్యక్షులు అమీర్ భాష , అడ్వకేట్ రఘురామిరెడ్డి, బ్రహ్మానంద ఆచారి, నార్ల ప్రకాశం, ఎన్జీవో వెంకటేశ్వర్లు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా



**నేటి సాక్షి గన్నేరువరం, (బుర్ర అంజయ్య గౌడ్ ) :** గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు వీహెచ్పీఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మరియు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో వికలాంగుల పెన్షన్ 4000 నుండి 6000వేలు ,చేయూత పెన్షన్ దార్ల పెన్షన్ 2000 నుండి 4000వేలు, కండరాల క్షీణిత పూర్తి వైకల్యం కలిగిన వారికి 15000 వేల రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి రేపాక బాబు మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 21 నెలలు గడుస్తున్న పెన్షన్ దార్ల సమస్యలు పరిష్కరించడంలో మరియు వారికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడంలో పూర్తిగా విఫలమై జరిగిందని అన్నారు అనంతరం పంచాయతీ కార్యదర్శుల గారికి వినతి పత్రాలు సమర్పించడం జరిగింద మండల ఉపాధ్యక్షులు కళ్ళేపెల్లి సురేష్ మాదిగ సీనియర్ నాయకులు కళ్ళేపెల్లి కొమురయ్య మాదిగ గోపాల్ రెడ్డి ముత్యం రెడ్డి బొజ్జ భూమయ్య సందనవేణి పర్శరాములు బత్తుల రాయమల్లు కళ్ళేపెల్లి భూమయ్య వృద్ధులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
21 సెప్టెంబర్2025


# పర్యావరణాన్ని కాపాడుకుందాం

- ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం: డిప్యూటీ తాసిల్దార్ కే అరుణ.

**నేటి సాక్షి:కొత్తపల్లె 20 :** కొత్త పల్లె గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్రా, కార్యక్రమంలో ఈరోజు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిప్యూటీ తాసిల్దార్ కే అరుణ పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకుందాం, ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం,అంటూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత ఉంచుకొని ప్రతి ఇంటి దగ్గర ఒక మొక్క నాటితే ఆ మొక్క నుండి వచ్చే ఆక్సిజన్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది మొక్కలు నాటండి ఆక్సిజన్ తో ఆరోగ్యంగా ఉండండి అంటు రోగాలకు దూరంగా ఉండండి పరిసరాల పరిశుభ్రత కోసం ప్రతి ఇంటి ముందు శుభ్రపరచుకోవాలి ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం వలన ఆరోగ్యం మరియు ఆక్సిజన్ మరియు చెట్లనుంచి వచ్చే ఆహ్లాదకరమైనటువంటి వాతావరణం, ప్రతి ఒక్కరు మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి వాటి వల్ల మనకు మంచి ఆయురారోగ్యాలతో ఉంటామని డిప్యూటీ తాసిల్దార్ కే అరుణ వివరించి చెప్పడం జరిగింది.



ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చిన్నస్వామి, గ్రామ సర్పంచ్, మరియు టీడీపీ నాయకులు, ఏఎన్ఎం,ఆశ కార్యకర్తలు, స్వచ్ఛ భారత్ వాళ్ళు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరమ పవిత్రం..నవరాత్రి వేడుకలు

- తరిమల హరి శంకర శర్మ అర్చకుడు వాసవి మాత దేవాలయం దేవరకద్ర
- 22 నుండి దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 20 :** పరమ పవిత్రం నవరాత్రి వేడుకలు అని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అర్చకుడు తరిమల హరి శంకర శర్మ అన్నారు. ఈనెల 22 నుండి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు. ఈ సంస్కృతి, మానవ వ్యవస్థ – భూమి, చంద్రుడు, సూర్యుడు ఇంకా దైవం యొక్క వివిధ అంశాలతో దాని సంబంధం గురించిన లోతైన పరిశీలనలపై వేళ్ళూనుకొని ఉందన్నారు. మనం మన పండుగలను ఎప్పుడు ఎలా జరుపుకుంటాము అనే దానిలో కూడా ఇది ప్రతిబింబిస్తుందన్నారు. నవరాత్రి అంటే అక్షరాలా "తొమ్మిది రాత్రులు" అమావాస్య తిథి మరుసటి రోజు నుండి ఈ తొమ్మిది రాత్రులని లెక్కిస్తారన్నారు. శుక్ల పక్షంలోని మొదటి తొమ్మిది రోజులూ స్త్రీతత్వంగా పరిగణించ బడతాయన్నారు. దివ్యత్వంలోని స్త్రీతత్వాన్ని సూచించే దేవికి ఈ సమయం విశిష్ట మైనదన్నారు. తొమ్మిదవ రోజుని నవమి అంటారన్నారు. పౌర్ణమి తిథి దగ్గరలోని ఒకటిన్నర రోజు తటస్థ కాలం,మిగతా పద్దెనిమిది రోజులూ స్వాభావికంగా పుంసత్వానివన్నారు. మాసంలోని స్త్రీతత్వానికి చెందిన రోజులు దేవి గురించినవి, ఇందుకే సాంప్రదాయంలో నవమి వరకూ జరిగే ఆరాధన అంతా దేవికి అంకిత మైనదన్నారు.



సంవత్సరంలో ఇలాంటి తొమ్మిది రోజుల వ్యవధులు పన్నెండు ఉంటాయి, అలాగే ఇవి దివ్య స్త్రీ లేదా దేవిలోని వివిధ కోణాలపై దృష్టి పెడతాయన్నారు. అక్టోబర్ సమయంలో వచ్చే నవరాత్రి ఎంతో ప్రధానమైనదిగా పరిగణించబడుతుంది, ఎందుకంటే సకల విద్యాస్వరూపిణి అయిన శారదా దేవికి అంకితమైన సమయం అది. మానవుడు చేయగల అనేక విషయాల్లోకెల్లా, ఈ సంస్కృతి విద్యాభ్యాసానికి అత్యంత ప్రాధాన్యతను ఆపాదించిందన్నారు. ఇతర ప్రాణులు మనకంటే వేగంగా నడవగలవు, మనకంటే దృఢంగా ఉంటాయి, మనం చేయలేని ఎన్నో వాటిని అవి చేయగలవు – కానీ మనం నేర్చుకున్నట్టుగా అవి నేర్చు కోలేవన్నారు. మానవునిగా ఉండడంలోని గర్వం ఏంటంటే, మీరు సుముఖంగా ఉంటే గనుక మీరు ఏదైనా నేర్చుకోగలరు.

### నవరాత్రి ప్రాముఖ్యత.-స్త్రీతత్వం ధరించు వేళ

"పురుషత్వం" లేదా "స్త్రీతత్వం" అన్నప్పుడు, మనం మాట్లాడేది లింగభేదం గురించి కాదన్నారు. సృష్టిలోని ప్రాథమిక ధ్రువత్వ గుణాల గురించి మాట్లాడుతున్నాము. పగలు–రాత్రి, వెలుగు–చీకటి, పురుషత్వం– స్త్రీత్వం, అలాగే ఆడ–మగ –ఈ ధ్రువత్వాల మధ్య మాత్రమే ఈ భౌతిక ప్రపంచం ఉనికిలో ఉండగలదన్నారు. ఆడ–మగ అనేవి స్త్రీతత్వం అలాగే పురుషత్వం యొక్క వ్యక్తీకరణలు, స్వతహాగా అవి గుణాలు కావన్నారు. శరత్కాలపు విషువత్తుకు పిదప కాలం స్త్రీతత్వం ధరించే సమయం. సంవత్సరంలో ఈ సమయం సహజంగానే స్త్రీతత్వానికి అనువైనది. కొన్ని సమాజాలు స్త్రీతత్వాన్ని సుస్థిరపరిచేందుకు ఎరుకతో కృషి చేశాయి, ఎందుకంటే పురుషత్వం అంతగా ప్రోత్సాహం లేకుండానే దానికదే స్థిరీకరించు ఉంటుందన్నారు. స్త్రీతత్వం దానికదే సుస్థిరం చేసుకోవాలంటే, దానికి సహకారం అవసరం – లేదంటే గనుక అది మరుగున పడుతుందన్నారు. ఏ సమాజాన్ని తీసుకున్నా, స్త్రీతత్వం గనుక మరుగున పడితే, అందులోని వారు దోపిడీదారులుగా అవుతారన్నారు. దానర్థం వాళ్ళు శూన్యమైన జీవితపు చట్రంలో కూర్చుండి పోతారన్నారు. వాళ్ళు ప్రపంచం మొత్తాన్ని జయిస్తారు, కానీ ప్రపంచపు ఆస్వాదన తెలియని వారు ఇదే పురుషత్వంలోని దుస్థితి వారు ప్రపంచంలో ఉన్నత స్థితికి చేరుతారన్నారు. ఆ ఎత్తుల్లోనే దుఃఖాన్ని అనుభవిస్తారన్నారు.

# దయ దానగుణం దివాకర్ రెడ్డి ఆస్తులు



- తుడా చైర్మన్ పదవికి సమర్థవంతమైన వ్యక్తి డాలర్స్ దివాకర్ రెడ్డి..
- మాజీమంత్రి పరసారత్నం

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల) :** 9 నియోజకవర్గాలు, 7 మున్సిపాలిటీలు 1 కార్పొరేషన్ పరిధిలో ఉన్న తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవికి సమర్థవంతమైన వ్యక్తి డాలర్స్ దివాకర్ రెడ్డి గా భావించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ పదవి ఆయనకు ఇచ్చారని మాజీమంత్రి పరసారత్నం కొనియాడారు. తిరుపతిలోని మాజీమంత్రి పరసారత్నం నివాసంలో శనివారం తెలుగుదేశం పార్టీ, దళిత, ప్రజా సంఘాల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ, దళిత ప్రజా సంఘాల నాయకులు దివాకర్ రెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ మంచి నడవడిక దయ,దానగుణం సమర్థవంతమైన నాయకత్వ లక్షణాలు ఉన్న వ్యక్తి డాలర్స్ దివాకర్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆయన సమర్థతను మెచ్చుకొని తుడా చైర్మన్ పదవిని ఇచ్చిందని చెప్పారు. ఆయన హయాంలో తిరుపతి నగరంతో పాటు తొమ్మిది నియోజకవర్గాలు అభివృద్ధి సాధిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తాను తుడా చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన 100 రోజుల్లో ఐదేళ్లలో చేసే అభివృద్ధి పనులను చేశానని అదేవిధంగా 40 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించానని ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అభివృద్ధి పనులు చేశానని వివరించారు.. నూతన తుడా లేఔట్స్ కు శ్రీకారం చుడుతున్నామని, వచ్చే ఏడాది నవంబర్ కల్లా తిరుపతికి ఐకాన్ గా నిలుస్తున్న తుడా టవర్స్ ను పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి నాయకులు కలిసికట్టుగా రానున్న మున్సిపల్, సంస్థగత ఎన్నికల్లో పనిచేసి 100% సీట్లు దక్కించుకునే విధంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ,దళిత,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీపల్లిలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 20 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం లక్ష్మీ పల్లి ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ఆవరణలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు , స్థానిక మహిళలలు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మను భక్తి శ్రద్ధలతో పూజించారు.అనంతరం సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలతో అట్టహాసంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు వైభవంగా జరుపుకునే ఒక గొప్ప వేడుక బతుకమ్మ అని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఉన్నత , ప్రాథమిక పాఠశాలల హెచ్ యంలు కెకె శ్రీనివాస్, ఎస్. కల్పన, ఉపాధ్యాయులు అశ్విని చంద్రశేఖర్, విజయ లక్ష్మీ, నాగేశ్వర్ రెడ్డి , మురళీధర్, ఆశ్ర ఖాద్రి, డి.శంకర్, కావాలి సుజాత, కమల్ రాజ్, మదన్, సిబ్బంది అహ్మద్ బిన్ ఇసాక్, వెంకట్ రాములు.

# శంకర్‌పల్లిలో వీధి కుక్కల కొరకు యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ క్యాంప్




**నేటి.సాక్షి శంకర్‌పల్లి: సెప్టెంబర్ 20:** శంకర్‌పల్లిలో మున్సిపల్ అధికారులు శనివారం బ్లూ క్రాస్ సొసైటీ వారితో కలిసి మాస్ యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ పట్టణంలో 15 పెంపుడు కుక్కలకు వ్యాక్సినేషన్ చేయించడం జరిగింది. 24 వీధి కుక్కలను స్టెరైజేషన్ కోసం తరలించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బి ఆనంద్, బ్లూ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# షీ టీమ్ అవగాహన సదస్సు...




**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి సతీష్ :** జోగాపూర్ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ అవగాహన సదస్సు శనివారం నాడు జోగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ, విద్యార్థుల కోసం సిరిసిల్ల షీ టీమ్ ఆధ్వర్యంలో "షీటీం అవగాహన" సదస్సు నిర్వహించబడింది. షీ టీమ్ ఇన్‌చార్జ్ , ఆర్ఎస్సై ప్రమీల మాట్లాడుతూ బాలికలు సామాజిక మాధ్యమాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనవసరమైన వ్యామోహాలకు లోనై జీవితాలను పాడు చేసుకుని తల్లిదండ్రులకు దుఃఖం మిగిల్చరాదని సూచించారు. బాలికలు మోసపోయే అవకాశాలను సోదాహరణంగా వివరించి, ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశించుకుని పదవుల్లో రాణిస్తూ జీవితాన్ని సాఫల్యంగా తీర్చిదిద్దుకోవాలని ప్రేరేపించారు. ఎలాంటి అప్రమత్తత లేదా సమస్య వచ్చినా వెంటనే షీ టీమ్‌ను సంప్రదించి పరిష్కారం పొందవచ్చని పేర్కొన్నారు. అదే విధంగా బాలురు మద్యం, మత్తు పదార్థాలు మరియు ఇతర హానికర అలవాట్లకు దూరంగా ఉండాలని, అటువంటి అలవాట్ల వలన తలెత్తే సమస్యలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రాజు, ఎఎపిసి చైర్ పర్సన్ లావణ్య, ఉపాధ్యాయులు మహేష్, జావీద్, గోవర్ధన్, శ్రీనివాస్, పద్మ, నరసయ్య, అంజయ్యలతో పాటు షీ టీమ్ సభ్యులు, వీరయ్య, శ్రీనివాస్, శ్రీలత పాల్గొన్నారు.

# బిజెపి కడారి బాబు కన్నుమూత

### నివాళులర్పించిన శ్రీరాములు యాదవ్



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:** రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల తుమ్మలూరు గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్ సోదరుడు శ్రీ కడారి బాబు స్వర్గస్తులయ్యారు.విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ అందెల శ్రీరాములు వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన బాబు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు యాదిష్,రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




# వృద్ధులు, వితంతువులు, వికలాంగుల నిరసన

**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ముందు ఈరోజు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు నిరసన తెలిపారు. గ్రామ సెక్రటరీలకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి రావుగల బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ హాజర య్యారు. అనంతరం మాట్లాడుతూ:–కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వికలాంగులకు రూ. 6,000,ఇతర ఆసరా పెన్షన్లు రూ. 4,000,తీవ్ర వికలాంగులకు రూ. 15,000 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలను చెల్లించడంతో పాటు కొత్త దరఖాస్తుదా రులందరికీ దరఖాస్తు తేదీ నుండి పెన్షన్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగుల శక్తి ఏంటో త్వరలోనే చూపిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమం కల్వకోల్, గట్టుపల్లి, నాగారం, దుబ్బచర్ల, ఆకన్‌పల్లి, మంచన్పల్లి, నాగిరెడ్డిపల్లి, సుభాన్‌పూర్, పెండ్యాల, రావిరాల, గంగారం, తుమ్మలూరు తదితర గ్రామాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ,ఎంఎస్పీ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ మాదిగ,మాజీ మండల అధ్యక్షుడు జంగన్న మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి అర్జున్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్ మాదిగ,గూడెం రాములు మాదిగ,ఆశపల్లి శంకరయ్య మాదిగ,కొండని మహేందర్ మాదిగ తదితరులు. భారీ ఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు పాల్గొని తమ ఆవేదనను వ్యక్తం చేశారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



- రక్తదాన శిబిరం ఏర్పాటు
- హాజరైన మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ, కొండా ప్రశాంత్ రెడ్డి

**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 20 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట మండల కేంద్రంలో శనివారం సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డి 82 వ జన్మదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆస్పత్రిలో రక్తదాన శిబిరం మరియు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర కేక్ కటింగ్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ, దేవరకద్ర నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతి నాలుగు నెలలకు ఒకసారి తప్పకుండా రక్తదానం చేయాలని, ఎమర్జెన్సీ లో ఉన్న రోగులకు రక్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అలాగే కొత్తకోట పట్టణానికి చెందిన ఫిలిం బోర్డు మెంబర్ పబ్బా నరేందర్ కు మాధవశాత్తు కాలికి గాయం కావడంతో ఆయనను కొండా ప్రశాంత్ రెడ్డి తో కలిసి వెళ్లి ఎంపీ డీకే. అరుణమ్మ పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు భరత్ భూషణ్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ పద్మజా రెడ్డి, కొత్తకోట మండల అధ్యక్షుడు నరసింహ, సుబ్బిరెడ్డి, వెంకట్రెడ్డి, నారాయణమ్మ,దాబా శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, నవీన్ రెడ్డి, బుచ్చిరెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, శ్రీకాంత్, రఘులతో ఆటో ముఖ్య కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరచాలి

- డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు
- నూతనంగా జిన్నారం,గడ్డపోతారం లయన్స్ క్లబ్ ఏర్పాటు
- ప్రకాష్ చారి,ఆనంద్ క్లబ్ ఛైర్మెన్ గా బాధ్యతలు

**నేటి సాక్షి జిన్నారం జిన్నారం :** సేవచేయాలంటే లయన్స్ క్లబ్ మంచి మార్గమని, లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పర్చాలని డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు అన్నారు. జిన్నారం, గద్దపోతారం మున్సిపాలిటీల నూతన క్లబ్ ఏర్పాటు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉ ండాలన్నారు. లయన్స్ క్లబ్ ద్వారా సేవచేయడం సంతోషకరమన్నారు. నూతనంగా ఏర్పాటైన క్లబ్ లు విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో బెస్ట్ క్లబ్ లు ఎదగాలన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ లయన్స్ క్లబ్ స్నేహబంధు ఛైర్మెన్ రాఘవేంద్ర రావు, జనరల్ సెక్రటరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.




నూతనంగా ఏర్పాటైన జిన్నారం మున్సిపల్ లయన్స్ క్లబ్ ఛైర్మెన్ గా సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. సెక్రటరీ గా గంగు రమేష్, ట్రేజరర్ గా ప్రభాకర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ గా కరుణసాగర్ రెడ్డి, లు బాధ్యతలు సేకరించారు. గడ్డపోతారం మున్సిపల్ లయన్స్ క్లబ్ ఛైర్మెన్ గా ప్రకాష్ చారి, ఎన్నికయ్యారు. ఉ పాధ్యక్షులుగా పెంటేష్, సెక్రటరీగా బాశెట్టిగారి శ్రీధర్, ట్రెజరగా దండే శ్రవణ్ బాధ్యతలు స్వీకరించారు

# అంగన్వాడీ-భవిత సెంటర్ నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి



- ఈజిఎస్, ఎస్డిఆర్ఎఫ్ నిధులతో మంజూరైన పనులను సకాలంలో పూర్తి చేయాలి
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు, గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, సౌచాలయాల నిర్మాణాలపై శనివారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడివోలు పాల్గొన్నారు.

## పనుల వేగవంతం చేయాలని ఆదేశాలు

జగిత్యాల జిల్లా కలెక్టర్ అధికారులను క్షేత్రస్థాయిలో అంగన్వాడీ, భవిత సెంటర్, పంచాయతీ భవనాలు, పాఠశాల సౌచాలయాలు, కిచెన్ షెడ్ నిర్మాణాలపై పర్యవేక్షించమని ఆదేశించారు. మార్కౌట్ చేసిన పనులను వెంటనే ప్రారంభించి, ప్రారంభమైన భవనాలను త్వరగా పూర్తిచేయమని గుత్తే దారులకు సూచించారు.

## శిథిలావస్థలో ఉన్న భవనాల పరిష్కారం

శితిలావస్థలో ఉన్న అంగన్వాడీ భవనాలను గుర్తించి, వాటి స్థానంలో నూతనంగా మంజూరైన కేంద్ర భవనాల పనులు తక్షణమే ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. స్థల సేకరణలో సమస్యలు ఉంటే, గ్రామ సభలలో తెలియజెప్పి పరిష్కరించమని సూచించారు.

## నిర్మాణాల జాప్యం నివారణ

పాఠశాల సౌచాలయాల నిర్మాణంలో జాప్యం చేయకూడదని, ఇప్పటికే అనుమతులు పొందిన నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు మరమ్మతుల కోసం ఎస్డిఆర్ఎఫ్ నిధులను వినియోగించాలని, నిర్మాణ స్థల సేకరణలో దాతలు ముందుకు వస్తే ప్రోత్సహించమని తెలిపారు.

## దసరా సెలవులు గమనిస్తూ..

రేపటి నుండి దసరా సెలవులు ఉండడం miatt, అంగన్వాడీ, భవిత సెంటర్ పనులను సెలవులు ముగిసే వరకు వేగవంతంగా పూర్తి చేయమని కలెక్టర్ ఆదేశించారు. మండలాల వారీగా అధికారులు సమస్యలను కలెక్టర్‌కు వివరించగా, పలు సూచనలు చేశారు. పనులు పూర్తి చేసి బిల్లులు పొందాలని గుత్తే దారులకు తెలిపవలసిందిగా పేర్కొన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ రాజగౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరన్, డిడబ్ల్యూవో నరేష్, డిఈవో కే. రాము, ఎంపిడివోలు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికా రులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# టేకు దుంగల అక్రమ రవాణా భగ్నం

**ద్విచక్ర వాహనంతో టేకు దుంగల తరలించిన వ్యక్తిని పట్టివేత..**



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్) :** చందుర్తి మండలంలో టేకు దుంగల అక్రమ రవాణాను పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ద్విచక్ర వాహనంపై టేకు దుంగలను తరలిస్తున్న వ్యక్తిని పట్టుకొని, వాహనం మరియు దుంగలను అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. చందుర్తి ఎస్సై జె. రమేష్ తెలిపిన వివరాల ప్రకారం చందుర్తి మండల కేంద్రానికి చెందిన బొల్లు దేవరాజు డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో గ్రామ శివారులోని డ్యామ్ అవతల అటవీ ప్రాంతంలో రెండు టేకు దుంగలను నరికాడు. అనంతరం వాటిని తన నల్లరంగు ఫ్యాషన్ ప్రో ద్విచక్ర వాహనం నంబర్ AP 15 AV 2706 పై తరలిస్తుండగా చందుర్తి బస్టాండ్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి, ద్విచక్ర వాహనంతో పాటు టేకు దుంగలను తదుపరి చర్యల నిమిత్తం సంబంధిత అటవీ శాఖ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నరేంద్ర మోదీ 75వ జన్మదిన సందర్భంగా సేవ పక్వాడ్ కార్యక్రమం

**మహేశ్వరం బిజెపి కార్యాలయంలో రక్తదాన శిబిరం**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కార్యాలయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమాన్ని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో సంగం బ్లడ్ బ్యాంక్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు ప్రధాన అతిథులుగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. శ్రీరాములు మాట్లాడుతూ,సేవా భావనతో రక్తదానం చేయడం ఒక గొప్ప పని అని,మోదీ జన్మదినాన్ని సామాజిక సేవలతో జరుపుకోవడం ప్రతి కార్యకర్తకు గర్వకారణమని తెలిపారు. రక్తదాన ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని,యువత ఈ తరహా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు,కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు, బిజెపి నాయకులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# టాక్సులు కడుతున్నా అభివృద్ధి పనులు గాలిలో!



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజలు క్రమం తప్పకుండా టాక్సులు కట్టుతున్నప్పటికీ,గతంలో ఆమోదించిన అనేక అభివృద్ధి పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదు. పెండింగ్ అభివృద్ధి పనులు: 03/07/2023 %-% భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ (డోమ్ ఆడిటోరియం) %- ₹15,00,000/- 12/12/2022 -% భీష్మ నగర్ కాలనీలో చిల్డ్రన్స్ పార్క్ అభివృద్ధి %- ₹8,00,000/- %గండారెడ్డి నగర్ కాలనీ %-% ఓపెన్ జిమ్ %- ₹15,00,000/-13/05/2023 -% భీష్మ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ ఎలక్ట్రిఫికేషన్ %- ₹%10,00,000/-కొన్ని పనులకి టెండర్లు ఇప్పటికే పూర్తి అయినప్పటికీ, పనులు ప్రారంభం కాలేదు. మాజీ కార్పొరేటర్ బంగారు అనిత ప్రభాకర్ ఆవేదన: 21వ డివిజన్ ప్రజలపై ఎందుకు చిన్న చూపు చూపుతున్నారు? మా ప్రజలు టాక్సులు కట్టడం లేదా? గతంలో ఆమోదం పొందిన పనులు ఇంకా పెండింగ్‌లో ఉ ండటం ప్రజలతో జరిగిన పెద్ద అన్యాయం. వెంటనే పనులు ప్రారంభించకపోతే, ప్రజలందరితో కలిసి కార్పొరేషన్ కార్యాలయం ముందు పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వస్తుంది అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు రాలగూడం రామకృష్ణారెడ్డి,బీజేవైఎం నాయకులు బంగారు రాహుల్,సతీష్ నందా తదితరులు పాల్గొన్నారు

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
21 సెప్టెంబర్2025


# మున్సిపల్ కార్యకలాపాలు మరియు శాఖల పనితీరుపై సమీక్ష



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20 :** ,రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం జల్ పల్లి మున్సిపల్ ఆవరణలో స్పెషల్ ఆఫీసర్ జి. వెంకటనారాయణ అధ్యక్షతన జలపల్లి మున్సిపాలిటీలో మున్సిపల్ కార్యకలాపాలు, శాఖల పనితీరుపై సమీక్ష సమావేశం నిర్వహించబడింది ఇట్టి సమీక్ష లో బాగంగా ఇచ్చిన ముఖ్య సూచనలు:

### రెవెన్యూ విభాగం

రోజువారీ పన్ను వసూళ్లకు బిల్ కలెక్టర్లకు లక్ష్యాలు కేటాయించడం, తక్కువగా అంచనా వేసిన ఆస్తులను సమీక్షించి రికార్డు చేయాలి, ఇంజనీరింగ్ విభాగం డ్రైనేజీ పనులు, వీధి దీపాలు, నీటి సరఫరా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి, వర్షాకాలం దృష్ట్యా అత్యవసర పనులు త్వరగా పూర్తి చేయాలి, అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.

### టౌన్ ప్లానింగ్ విభాగం

పెండింగ్‌లో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి, అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి, అనధికార నిర్మాణాలపై నోటీసులు ఇవ్వాలి.

శానిటేషన్ విభాగం రోజువారీ చెత్త సేకరణలో తడి – పొడి చెత్త వేరు చేయాలి, రోడ్డు శుభ్రపరిచే పనులు, డ్రెయిన్ శుభ్రత పనులు పర్యవేక్షించాలి, మార్కెట్, కంపోస్ట్ యార్డ్ శుభ్రతను కాపాడాలి, ఆర్గానిక్ కంపోస్ట్ తయారీ చేసి రైతులకు విక్రయించాలి.

### అకౌంట్స్

జీతాల చెల్లింపులు సమయానికి జరగాలి, అన్ని రిజిస్ట్రర్లను క్రమబద్ధంగా నిర్వహించాలి, బడ్జెట్ ను అనుసరించాలి ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగం ఉద్యోగుల బెనిఫిట్స్ & ఇంక్రిమెంట్ పెండింగ్ జీత భత్యాలు చెల్లించండి ఎంఈపిఎంఎ విభాగం వీధి వ్యాపారుల పథకాలపై ఆన్‌లైన్ లావాదేవీలు జరపాలి ప్రభుత్వం ద్వారా వచ్చే లబ్ధి పొందేలా చూడాలి. వనమహోత్సవం నాటిన మొక్కల జీవన శాతం పెంచడానికి చర్యలు తీసుకోవాలి అని తెలిపినారు. ఈ సమావేశానికి కమిషనర్ శ్రీ బి. వెంకట్రామ్, డిప్యూటీ ఈఈ ఇష్రత్ ఆయేషా తాన్వీర్, మేనేజర్ ఎస్.ఎం. అర్షద్ అహ్మద్, రెవెన్యూ ఆఫీసర్ శ్రీమతి జ్యోతి, సానిటరీ ఇన్స్పెక్టర్ మొయిన్ బాబా, జూనియర్ అకౌంటెంట్ అబ్దుల్ హకీమ్& మహేష్, టీఎంసీ ఇన్‌చార్జ్ శివకుమార్, వార్డు అధికారులు మరియు ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది అని తెలిపినారు.బీ.వెంకట్రామ్ కమిషనర్ జల్ పల్లి మున్సిపాలిటీ

# ఏనుగు జంగారెడ్డి కి గ్లోబల్ శాంతి అవార్డు



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20 :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రానికి చెందిన ఏనుగు జంగారెడ్డికి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డికి గ్లోబల్ శాంతి అవార్డు 2025 ఎంపిక. గత 25 సంవత్సరాలుగా నిరంతరం సమాజసేవ, బలహీన వర్గాల అభివృద్ధి కి సేవలందిస్తూ, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏనుగు జంగారెడ్డికి రాష్ట్రం నుంచి ఒక్కరికి ఇచ్చే గ్లోబల్ పీస్ అవార్డు అంతర్జాతీయ శాంతి దినోత్సవం సందర్భంగా ఎంపిక చేసినట్టు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఢిల్లీ శివకుమార్ ముదిరాజ్ వేడుక పత్రికా ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని దెబ్బడగూడ గ్రామం కి చెందిన ఏనుగు జంగారెడ్డి గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో అంచెలంచెలుగా ఎదిగి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీగా, జడ్పిటిసిగా ఎన్నో గ్రామీణ అభివృద్ధి, యువకుల సంక్షేమం, మహిళాభివృద్ధి కొరకై నిరంతరం పాటుపడుతూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు,శాంతి,సామర మతసామరస్యం, పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణ,ఉచిత ఆరోగ్య శిబిరాలు,లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజల నుండి ఎన్నో ప్రశంసలు అందుకున్నారు.

# దేవరకద్రలో బతుకమ్మ సంబరాలు



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 20 :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని సివి రామన్ ఉన్నత పాఠశాలలో శనివారం బతుకమ్మ ముందస్తు సంబరాలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలకు చెందిన మహిళ ఉపాధ్యాయులు, విద్యార్థులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి గౌరమ్మను భక్తిశ్రద్ధలతో పూజించారు. అనంతరం సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలతో అట్టహాసంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపల్ జోబి థామస్ ప్రసంగిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుంది అన్నారు. తొమ్మిది రోజులపాటు ఆడపడుచులు వైభవంగా జరుపుకునే ఒక గొప్ప వేడుక బతుకమ్మ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు ఆయా తరగతుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషణ్ మా కార్యక్రమాలు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ మా కార్యక్రమాలు నిర్వహించారు చింతమాకులపల్లి పిఎల్ కొత్తూరులో ఐసిడిఎస్ ఏసీడీపీఓ సుజాత సూపర్వైజర్ సులోచన ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా ఏ కొత్తకోటలో సూపర్వైజర్ రాధా ఆధ్వర్యంలో పోషక విలువలను గురించి గర్భవతులు బాలింతలకు వివరించారు అదేవిధంగా ఆరోగ్య వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు మహిళలు పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని వాటిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఆయా కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

# హాసిత మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

### "తెలంగాణా రాష్టానికి ప్రతీక బతుకమ్మ" : ప్రిన్సిపాల్ మెండు వెంకట్ రెడ్డి




**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని హాసిత మహిళ డిగ్రీ కళాశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మెండు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను పేర్చి, పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహసీల్దార్ ని కలిసి న నాయకులు



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి నూతన తహసీల్దార్ ఆనంద్ కుమార్ ని కలసి శాలువాతో సత్కరించిన పెగడపల్లి మండల పద్మశాలి సంఘంనాయకులు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు గాజుల గంగమల్లేశం,ఉపాధ్యక్షులు గాలిపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి భోగ గంగాధర్,క్యాషియర్ గోపి,పెగడపల్లి అధ్యక్షులు. గాజుల నర్సయ్య,బతిక పల్లి సంఘం అధ్యక్షులు. ఒల్లాల వెంకటరమణ,యూత్ అధ్యక్షులు. బద్రి తదితరులు పాల్గొన్నారు

# కోకో విజేతగా పుధిపట్ల పాఠశాల విద్యార్థులు



**నేటి సాక్షి న్యూస్ చౌడేపల్లి :** కోకో విజేతగా పుదీపట్ల పాఠశాల విద్యార్థులు నిలచారు మండలంలోని పంచాయతీ కేంద్రం పుధిపట్ల ఉన్నత పాఠశాలలో మండల స్థాయి కోకో పోటీలు జరిగాయి హెూరా హెూరి పోటీలలో భాగంగా పులిపట్ల ప్రథమ స్థానం మేకల చిన్నేపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సాధించారు అండర్ 14 విభాగంలో కోకో పోటీలు నిర్వహించారు దీంతో ఇరువురి పాఠశాలల్లోనూ విద్యార్థులను అభినందించారు కోకోలో మెలకువలు పాటించి విజయాన్ని సాధించిపెట్టిన విద్యార్థులను ఉపాధ్యాయులు స్థానికులు అభినందించారు మేకల చిన్నేపల్లి పాఠశాలలో పందిళ్ళపల్లి కి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు వినయ్ కోకోలో ప్రతిభ కనబరిచినందుకు అతన్ని అభినందనలతో ముంచెత్తారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలకు చెందిన పీఈటీలు ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు

# ముందస్తు బతుకమ్మ వేడుకలు...



**నేటిసాక్షి ప్రతినిధి చందుర్తి (సతీష్):** చందుర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిని వివరించారు. తెలంగాణలో ప్రసిద్ధి చెందిన బతుకమ్మ తొమ్మిది రోజులు ఆట, పాటలతో మహిళలు ఎంతో ఆనందంగా జరుపుకోవడం జరుగుతుంది. విద్యార్థులు రంగురంగుల పూలతో ఉమ్మడి ఆకులు సేకరించి బొడ్డెమ్మతో బతుకమ్మను పేర్చి ఆడుతూ, పాడుతూ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వివాహిత ఆత్మహత్య

**నేటిసాక్షి (కె గంగాధర్ )పెగడపల్లి :** పెగడపల్లి మండలం లోని బతికేపల్లి గ్రామానికి చెందిన మన్నే నీరజ (35)ఆత్మహత్య చేసుకుంది వివరాల్లోకి వెళ్తే మన్నే నీరజ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది ఇప్పటికే చాలా హాస్పిటల్స్ తిరిగిన తన ఆరోగ్యం కుదుటపడకపోవడంతో ఈరోజు ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఫ్యాన్ కి ఊరివేసుకుంది ఇది చూసిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచార%శీ% అందించారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దుర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

# పెన్షన్ పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పింది

- కోరుట్లలో చేయూత, వికలాంగులచే పంచాయతీ ముట్టడి
- చెట్ పల్లి లక్ష్మణ్

**నేటి సాక్షి - కోరుట్ల ( రాధారపు నర్సయ్య ) :** పెన్షన్ పెంపుపై ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వికలాంగులు, చేయూత పెన్షన్ దారులుఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ముందు మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన హామీని అమలు చేయమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్ పల్లి లక్ష్మణ్ శనివారం కోరుట్ల మండలంలోని పలు గ్రామ పంచాయతీలను ముట్టడి చేసి పంచాయతీ కార్యదర్శులకు వినతి పత్రాలు అందజేశారు.

### హామీ అమలు చేయాలి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం వికలాంగులకు ₹6,000, చేయూత పెన్షన్ దారులకు ₹4,000 పెంచాలని హామీ ఇచ్చినప్పటికీ, రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన 21 నెలల తర్వాత కూడా ఈ పెన్షన్లను పెంచలేదని విమర్శించారు.

### ప్రతిపక్ష నిర్లక్ష్యం - ఉద్యమం ఉధృతం



పెన్షన్ పెంపుపై ముఖ్యమంత్రి నిర్లక్ష్యం కొనసాగుతుండటంతో, రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, లింగంపల్లి రాజేష్, వికలాంగుల గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ఈడగోటి రాంబాబు, కోరుట్ల పట్టణ వి.హెచ్. పి. ఎస్. ప్రధాన కార్యదర్శి గట్ల సాయి ప్రసాద్, వికలాంగుల మారు మమత, తుదిగేని వజ్ర, తోట ఎంకమ్మ, తుదిగేని రాజలింగు, మారు దేవక్క, లక్ష్మి, వరక్క, గీత కార్మికుడు వలకొండ గంగారం గౌడ్, శనిగారపు ఎర్రన్న, వెంకన్న, రామన్న, కారింగుల రాజ గంగారం, శనిగారపు సంగయ్య, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, చేయూత పెన్షన్ దారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

16 ఆదివారం 21 సెప్టెంబర్2025


# కళ తప్పుతున్న బతుకమ్మ పండుగ

- కళ తప్పుతున్న బతుకమ్మ
- చప్పట్లు మరిచి కోలాటలతో నృత్యం

**నేటిసాక్షి :జగదేవపూర్ సెప్టెంబర్ 20 :** బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక. మహిళలు వివిధ రకాల పువ్వులను గోపురాకారంలో అందంగా పేర్చి బతుకమ్మను తయారు చేస్తారు. బతుకమ్మ పండుగ స్త్రీత్వానికి, మాతృత్వానికి, సంతానోత్పత్తికి ప్రతీకగా నిలిచే గౌరీ దేవిని పూజించే గొప్ప సంబరం. తెలంగాణలో కొన్ని సంవత్సరాల క్రితం బతుకమ్మ పండుగ వస్తే ఆ హడావిడి, సందడే వేరు. ప్రతి పల్లెలో ఎంగిలి పూల బతుకమ్మ నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు పాటు గౌరమ్మను కొలిచేవారు. దీంతో తెలంగాణ అంతటా ఆడపడుచుల ఆటపాటలతో ఆహ్లాదకరంగా ఉండేది. చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మ, ఏమేమి పువ్వొప్పునే గౌరమ్మ ఏమేమి కాయొప్పునే, బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ చక్కటి పాటలు పాడుతూ మహిళలు, యువతులు బతుకమ్మ చుట్టూ నృత్యం చేసేవారు. కాని ప్రస్తుత పరిస్థితులు ఇందుకు పూర్తి విభిన్నంగా తయారయ్యాయి.

**కళ తప్పుతున్న బతుకమ్మ పండుగ..**

తెలంగాణలో ఎంతో సంబరంగా జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రస్తుతం కళ తప్పుతుందా అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బతుకమ్మ ఆట పాట కనుమ-రుగవుతున్నాయి. గౌరమ్మను కొలుస్తూ జరుపుకునే బతుకమ్మ కొన్ని సంవత్సరాలుగా కొత్త పుంతలు తొక్కుతుంది. డీజే కల్చర్ గ్రామాల్లోకి విపరీతంగా చేరిపోవడంతో సంస్కృతి సాంప్రదాయాలను పక్కకు పోతున్నాయి. సినిమా పాటలు, డీజే సాంగ్స్ తో విచిత్ర డాన్సులు చేస్తూ బతుకమ్మ పండుగ అర్థాన్ని మార్చివేస్తున్నారు. ఇప్పుడే పరిస్థితి ఇలా ఉంటే రానున్న మరో 5, 10 సంవత్సరాల్లో అసలు సిసలైన బతుకమ్మ పండుగ అంతరించిపోయే ప్రమాదం నెలకొంది. ఇప్పటికైనా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా బతుకమ్మ పండుగ అంటే రానున్న తరాలకు తెలిసేలా ఇప్పటి నుంచే తగుచర్యలు తీసుకుని పండుగ ఉనికి కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# రోడ్డు ప్రమాదంలో గీత కార్మికుడికి తీవ్ర గాయాలు



**నేటి సాక్షి, ఎండపల్లి:** మండలంలోని గుల్లకోట స్మశానవాటిక ప్రాంతం కొండాపూర్ రోడ్డుపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన కథనం ప్రకారం చర్లపల్లి గ్రామానికి చెందిన పొన్నం రవి గౌడ్ (44) వృత్తి రీత్యా గీత కార్మికుడు రోజులాగే ఉదయం తాటిచెట్లు ఎక్కేందుకు మోకు ధరించి తన ద్విచక్ర వాహనంపై కొండాపూర్ వైపు వెళ్తుండగా ఎదురుగా వేగంగా వచ్చిన టాటా ఎస్ వాహనం అదుపుతప్పి బైక్ ను డీ కొట్టడంతో గీత కార్మికుడికి తల, శారీర భాగాలు తీవ్ర గాయాలతో రక్తస్రావం కాగా స్థానికులు హుటాహుటిన భాదితుడిని చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో కరీంనగర్ లోని ఓ ప్రయివేట్ అసుపత్రికి తరలించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టినట్లు సమాచారం. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# గ్లోబల్ హైట్స్ ఇ టెక్నో స్కూల్లో సంబరాలు



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** కోరుట్ల పట్టణంలోని గ్లోబల్ హైట్స్ ఇ టెక్నో స్కూల్లో ముందస్తు బతుకమ్మ మరియు దసరా పండుగలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని పాఠశాల ప్రిన్సిపాల్ గట్ల లక్ష్మి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ మన తెలంగాణ ఉనికి మరియు అస్తిత్వం అని, ప్రపంచంలో ఏక్కడ లేని విధంగా పూలనీ కొలిచే సాంస్కృతి మన తెలంగాణ సొంతమని, దసరా పండుగ చెడుపై మంచి గెలుపని,రెండు పండుగలు స్త్రీశక్తి తెలిపేవని,అదే త్రిశక్తి అని వేడుకలో చెప్పారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ గట్ల ప్రకాష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లి లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**నేటి సాక్షి ప్రతినిధి ( సుధాకర్ గౌడ్ ముదేలి ) శంకర్పల్లి న్యూస్ :** శంకర్ పల్లి లో మన ప్రియతమ నాయకులు, చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య శంకర్‌పల్లి, మండలం కి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేస్తారు ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మార్కెట్ చైర్మన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి గారు, మార్కెట్ డైరెక్టర్ ప్రశాంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, మధు, మల్లికార్జున, జగన్, పాల్గొన్నారు..

# బొడ్రాయి దుర్గామాత వాల్ పోస్టర్లు విడుదల.

**రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్**



**నేటి సాక్షి ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 20:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవం-ర్గము మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ చేతుల మీదుగా.. శ్రీశ్రీశ్రీ మహాశక్తి బొడ్రాయి దుర్గ మాత అమ్మవారి వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది యొక్క కార్యక్రమంలో... గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పుతాం

- పెన్షన్లు పెంచకుంటే,స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పుతాం
- గ్రామపంచాయతీ కార్యాలయాల ముట్టడి విజయవంతం
- వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం
- వి హెచ్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య



**నేటిసాక్షి :జగదేవపూర్ సెప్టెంబర్ 20 :** వికలాంగులు, వృద్ధులు, వితంతువులు,ఒంటరి మహిళలు,బీడీ కార్మికులు చేతివృత్తు దారుల మరియు ఆసరా పింఛన్దారుల పింఛన్లు పెంచాలని శనివారం రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యాలయల ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో జగదేవపూర్ మండలంలోని అన్ని గ్రామపంచాయతి కార్యాలయాల ముట్టడి విజయవంతంగా ముట్టడి జరిగింది. ఈ సందర్భంగా వి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం, మండల ప్రధాన కార్యదర్శి గుండ్రు ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను మరిచి వికలాంగులను మరియు చేయూత పింఛన్దారులను మోసం చేస్తుందని అన్నారు. మా ప్రభుత్వం రాగానే మొదటి నెల నుంచి 4016 ఉన్న వికలాంగుల పింఛను 6016 ఇస్తామని మరియు చేయూత పింఛన్లు అన్నిటిని 2016 నుండి 4016 కీ ఇస్తామని చెప్పి ఇప్పటికీ 20 నెలలు గడుస్తున్న పెన్షన్ పెంచలేదని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం వికలాంగుల పింఛన్లు పెంచకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల వికలాంగులు పాల్గొన్నారు.

# బడిలో బతుకమ్మ సంబరాలు



**నేటిసాక్షి :జగదేవపూర్ సెప్టెంబర్ 20 :** బతుకమ్మ పండుగ పురస్కరించుకొని శనివారం మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఉదయమే విద్యార్థినిలు మహిళా ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మకు కావలసిన తంగేడు గునుగు తీరొక్క పువ్వులను తీసుకువచ్చి బతుకమ్మలను తయారు చేశారు. అనంతరం పాఠశాల ఆవరణల్లోని పెట్టి బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు. ఆదివారము నుండి పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో అన్ని పాఠశాలలో బతుకమ్మ సంబరాలు మిన్నంటాయి. విద్యార్థినులు మహిళ ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాల్లో మునిగితేలారు. మహిళా ఉపాధ్యాయులు బతుకమ్మ పాటలు పాడగా విద్యార్థినులు చప్పట్లతో బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆటలాడారు. అలాగే కొన్ని పాఠశాలలో డీజే బతుకమ్మ పాటలతో నృత్యాలు చేస్తూ కోలాటం ఆడారు. అనంతరం బతుకమ్మలను గ్రామంలోని చెరువు కుంటల్లో నిమజ్జనం చేశారు. ముందస్తుగా బతుకమ్మ సంబరాల శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు పంట వేసిన వివరాలు తెలియజేయాలి



**నేటిసాక్షి :జగదేవపూర్ సెప్టెంబర్ 20 :** మండలంలో డిజిటల్ క్రాప్ బుకింగ్ ద్వారా పంటల నమోదు కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి వసంతరావు గొల్లపల్లి గ్రామంలో పరిశీలించారు. రైతులందరూ తాము వేసిన పంటల వివరాలను నమోదు చేసుకోవడానికి సంబంధిత సాయి విస్తీర్ణ అధికారి కి తెలియజేయాలని సూచించారు. పత్తి వేసిన రైతులందరూ కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్వీయ నమోదు చేసుకోవాలని తెలిపారు. తద్వారా పత్తి అమ్మకానికి సులభం అవుతుందని అన్నారు. ఈ వానాకాలంలో జగదేవపూర్ మండలంలో పత్తి 14230 ఎకరాలలో, వరి 10028 ఎకరాలలో, మొక్కజొన్న 225 ఎకరాలలో, కంది 58 ఎకరాలలో, మరియు కూరగాయలు 155 ఎకరాలలో సాగవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఖలీల్ ఈ రైతులు పాల్గొన్నారు.

# ప్రజెంటేషన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నేటి సాక్షి ,చేర్యాల :** చేర్యాల ప్రజెంటేషన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ కలిసి రంగురంగుల పూలతో బతుకమ్మను అలంకరించి సాంప్రదాయ వాతావరణం లో ఆడుతూ పాటలు పాడుతూ వేడుకలను అహ్లాదకరంగా విద్యార్థినులు సాంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, వలయాకారంలో ఆడుతూ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జ్యోతి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలుగు రాష్ట్రాల లో ఆచార సంప్రదాయాలకు ప్రతీక అని పూలతో చేసిన ఈ వేడుక మన సంస్కృతిలోని విశిష్టతను ప్రపంచానికి తెలియజేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ ఉత్సవాల ద్వారా ఐక్యత సంస్కృతిక విలువలు పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను నేర్చుకోవాలని ఆమె సూచించారు ఈ



కార్యక్రమంలో బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ %-% విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
ఆదివారం
21 సెప్టెంబర్2025


# శంషాబాద్ విమానాశ్రయంలో రూ.12 కోట్ల గంజాయి స్వాధీనం

- **దుబాయ్ నుంచి వచ్చిన భారతీయ మహిళ అదుపులో**
- **డీఆర్ఐ ఇంటలిజెన్స్ ఆధారంగా సీజ్ చేసిన అధికారులు**

**నేటి సాక్షి ప్రతినిధి శంషాబాద్ సెప్టెంబర్ 20:** రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల కేంద్రంలోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు భారీగా విదేశీ గంజాయిని పట్టుకున్నారు. దాని విలువ సుమారు రూ.12 కోట్లుగా ఉంటుందని అంచనా. దుబాయ్ నుంచి వచ్చిన భారతీయ మహిళ దీనిని రవాణా చేస్తూ పట్టుబడింది. ఇంటలిజెన్స్ ఆధారంగా డీఆర్ఐ హైదరాబాద్ జోన్ అధికారులు ఆ మహిళను అదుపులోకి తీసుకుని విచారించారు. ఆమె లగేజ్ బ్యాగ్ తనిఖీ చేయగా సుమారు 6 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి బయటపడింది. అనంతరం ఆమె మరో లగేజ్ తప్పిపోయిందని ఫిర్యాదు చేయగా అది ఈ రోజు హైదరాబాద్‌కు చేరింది. అందులోనూ మరో 6 కేజీల గంజాయి స్వాధీనం అయింది. మొత్తం 12 కేజీల హైడ్రోపోనిక్ గంజాయి విలువ రూ.12 కోట్ల వరకు ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఈ ఘటనపై ఆ ప్రయాణికురాలిని అదుపులోకి తీసుకుని డీఆర్ఐ అధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.



# నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించి ఎమ్మెల్యే



- **శ్రీ శ్రీ మూలస్థాన ఎల్లమ్మ నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరించి ఎమ్మెల్యే**

**నేటి సాక్షి తిరుపతి (బాదూరు బాల):** చంద్రగిరి పట్టణంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి అమ్మవారి దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవోపేతంగా జరుగనున్న సందర్భంగా ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖరరెడ్డి,ఇఓ తో కలిసి చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించారు ముందుగా ఆలయం చేరుకున్న ఆయనకు చైర్మన్, ఆలయం అధికారులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దర్శనం ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే దేవీ నవరాత్రి ఉత్సవాలపై ఆలయ అధికారులు పాలకమండలి చైర్మన్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు నవరాత్రి ఉత్సవాలకు సంబందించి ఆలయ ఈవో, చైర్మన్, కమిటీ సభ్యులు, భక్తుల నుంచి సూచనలు సలహాలు ఎమ్మెల్యే స్వీకరించారు ఈ సందర్భంగా ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని ఆలయ ఈఓ, చైర్మన్ కు పలు సూచనలు చేశారు ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్ని ప్రసాదాలు నాణ్యత లోపించకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆలయ ఈవో, చైర్మన్ కు సూచించారు ముఖ్యంగా ఆలయ పరిసరాలలో శానిటేషన్, పరిశుభ్రంగా ఉండేవిధంగా చూడాలని పంచాయతీ అధికారులకు పలు సూచనలు చేసారు పార్టీలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు చంద్రగిరి పట్టణానికి చెందిన రాజు గోపాల్ శెట్టి కుటుంబ సభ్యులు శ్రీ శ్రీ శ్రీ మూలస్థాన ఎల్లమ్మతల్లి అమ్మవారికి వెండి తాపడంతో కూడిన గజ వాహనంను ఇవ్వనున్నాన్న దాతను సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్, మండల స్థాయి అధికారులు,కమిటీ సభ్యులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రగతి విద్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

- **తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ..**
- **మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిక బతుకమ్మ ..**
- **కరస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు..**

**నేటి సాక్షి పాలేరు, సెప్టెంబర్ 20:** కూసుమంచి మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కొక్కిరేణి సీతారాములు విద్యార్థులకు బతుకమ్మ ప్రాముఖ్యతను తెలిపారు.. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ .. బతుకమ్మ పండుగ మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.. తొమ్మిది రోజుల పాటు రోజుకో రకంగా జరుపుకోవడమే బతుకమ్మ పండుగ ప్రత్యేకతను తెలుపుతోంది అన్నారు.. పాఠశాలలో వివిధ రకాల పూలతో తయారుచేసిన పెద్ద బతుకమ్మ చుట్టూ ఆట , పాటలతో విద్యార్థులు బతుకమ్మను ఆడారు.. చిన్నారులు తామే సేకరించిన పూలతో బతుకమ్మను తయారు చేసుకుని సందడి చేశారు.. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు కూడా పాల్గొని బతుకమ్మ ఆడారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు..



# మన్యంకొండలో వైభవంగా వెంకటేశ్వర స్వామి తిరుచ్చి సేవ



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 20 :** మహబూబ్ నగర్ జిల్లా లోని ప్రధాన దేవాలయమైన మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామి వారి తిరుచ్చి సేవా పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ పవిత్ర పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భగుడి నుండి శోభాయమానంగా అలంకరించిన తిరుచ్చి వాహనంపై స్వామివారిని ఊరేగింపుగా దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఊరేగింపుగా తీసుకువచ్చారు. పురోహితుల వేదమంత్రాలు, సన్నాయి వాయిద్యాలు, కాగడాల వెలుతురు, భక్తుల హరిణామశ్చరణల మధ్య స్వామి వారి ఊరేగింపు ముందు కదిలింది. ఈ సందర్భంగా మండపంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణల ఆధ్వర్యంలో స్వామివారికి పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్వామివారిని మళ్లీ తిరుచ్చి వాహనంపై రథమండపం నుండి గర్భగుడిలోకి తీసుకెళ్లి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు అలంకరణలో తిరుచ్చి వాహనంపై దేవస్థానం పురవీధుల గుండా ఊరేగుతూ భక్తకోటికి దర్శనం ఇచ్చారు. అలంకరణలో స్వామివారిని చూసి భక్తులు తన్మయం చెందారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త అళహరి మధుసూదన్ కుమార్, అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేష్, నరసింహయ్య, పాలక మండలి సభ్యులు, పర్యవేక్షకుడు నిత్యానంద చారి, దేవస్థానం సిబ్బంది, పురోహితులు, వివిధ ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** పట్టణంలోని హౌసింగ్ బోర్డులో గలా శ్రీ సాయి టెక్నో స్కూల్, మరియు చైతన్య నగర్ లోని సెంటజన్స్ హై స్కూల్ మరియు శిష్యా పాఠశాలలో శనివారం ముందస్తు ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ బతుకమ్మకి ప్రత్యేక పూజలు చేసి, చిన్నారులతో కలసి నృత్యం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రకృతిని పూజించే గొప్ప తెలంగాణ సంప్రదాయ పండుగ బతుకమ్మ అని, మన ఇంటి ఆడపడుతూ అందరూ కలిసి ఆడిపాడే ఈ పండుగను మన సాంప్రదాయాలను పిల్లలకు అర్థం అయ్యే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసిన స్కూల్స్ యాజమాన్యాలను అభినందించారు. అలాగే అందరికీ బతుకమ్మ మరియు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. తొమ్మిది రోజులు నిర్వహించే బతుకమ్మ వేడుకలను ప్రతిఒక్కరు వైభవంగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పాఠశాలల యాజమాన్యం, టీచర్స్, విద్యార్థులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాల్లో విద్యార్థులు



**నేటిసాక్షి (కె గంగాధర్)పెగడపల్లి :** పెగడపల్లి మోడల్ స్కూల్ నందు ముందస్తు బతుకమ్మ సెలబ్రేషన్స్ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల బతుకమ్మలు పేర్చి ఎంతో ఆనంద ఉత్సహాలతో బతుకమ్మ ఆట పాటలతో, సంబరాలు చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# గోవర్ధన్ నాయి కి ఘన సన్మానం



**నేటి సాక్షి, దేవరకద్ర సెప్టెంబర్ 20 :** మహబూబ్ నగర్ పట్టణ సేవ సంగం ఆధ్వర్యంలో శనివారం దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం బస్వాయ పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా సోషల్ మీడియా కో–కోఆర్డినేటర్ గా నియమితులైనా గోవర్ధన్ నాయిని ఘనంగా సన్మానించారు. జిల్లా నాయీ బ్రాహ్మణ సేవ సంఘం ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గోవర్ధన్ నాయి కి పూలమాలలు వేసి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలమూరు పట్టణ గౌరవ అధ్యక్షులు జనార్దన్ నాయీ, పట్టణ అధ్యక్షులు అశ్విని సత్యం నాయీ, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేపల్లి నర్సిములు, కొండన్న, మల్లేష్, కురుమూర్తి, శ్రీను, బాలు, సుమన్, ధర్మ, ప్రభు, చంద్రమౌళి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బతుకమ్మ సంబరాలు



**నేటి సాక్షి తొగుట సెప్టెంబర్ 20 :** తొగుట మండలంలోని వెంకటరావుపేటలో ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. చిన్నారులు వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. పల్లెల్లోజరగనున్న తొమ్మిది రోజుల బతుకమ్మ సంబరాలను పురస్కరించుకొని ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులు బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆట,పాటలు అలరించాయి. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు, చిన్నారులు పాల్గొన్నారు.